# మనవే'మన పద్యాలు

**ఆ. వె. అన్నిదానములను అన్నదానమె గొప్ప**
**కన్న తల్లి కంటె ఘనము లేదు;**
**ఎన్న గురునికన్న నెక్కుడు లేదయా!**
**విశ్వదాభిరామ వినురవేమ!**

**అర్థములు** :
ఘనములేదు = గొప్పది లేదు.
ఎన్న = ఎంచి చూడగా.
ఎక్కుడు= ఎక్కువ.

**తాత్పర్యము** : అన్ని దానములలోను ఆర్తులకు అన్నము పెట్టుట (అన్నదానము) శ్రేష్ఠమైనది. కన్నతల్లి కన్నా నెక్కువ అయినది ఏమీలేదు. పరిశీలింపగా గురువు కన్నా అధికమైనదేదీ లోకంలో లేదు. కాన పుత్ర ధర్మముగా తల్లితండ్రులను, శిష్యునిగా గురువును భక్తి శ్రద్ధలతో గౌరవించుట ఉచితము.

**ఆ. వె. తనువు విడిచి తాను తర్లి పోయ్యెడువేళ**
**తనదు భార్య సుతులు తగినవారలు**
**ఒక్కరైనరారు చిక్కుమాత్రమేగాని**
**తనదునుంచి తోడు తనకువేమ!**

**అర్థములు** : తనువు = శరీరము.
తర్లి పోవు = తిరిగి వెళ్ళిపోవు
సుతులు = బిడ్డలు.
చిక్కు = బంధము.

**తాత్పర్యము**: శరీరము విడిచి తరలి పోయేసమయములో అనగా మరణము సంభవించిన నాడు - భార్యగాని, పిల్లలుగాని, ఆప్తులనుకున్నవారుగాని, మన అంతస్తుకు తగ్గవారుగాని వెంటరారు. ఇవన్నీ తాత్కాలికముగా ఏర్పరచుకొన్న బంధములు మాత్రమే. చివరి వరకు వెంట వచ్చేది కేవలమూ చేసుకున్న కర్మ ఫలము. అనగా ఈ ప్రయాణములో మాత్రమూ ఎవరికి వారే తోడు.

*(ఇందులో కొంత భాగము స్వామి చిదాత్మానందగారి 'వేమన పద్యములు - అంతరార్థము' ప్రవచనములలో ఒంట పట్టించుకున్న సారాంశము. పూజ్య శ్రీ స్వామి చిదాత్మానంద గారికి ధన్యవాదములతో...)*